# న్యూ ఇండియా- న్యూ రైల్వే..పీపీపీలో ప్రాజెక్టులు

### రైల్వేలు

- భారత రైల్వే రంగం 68,031 కిలో మీటర్ల పొడవైన రైల్వే రూటును కలిగి ప్రపంచంలో 4వ అతిపెద్ద రైల్వే లైను కలిగిన దేశంగా ఉంది.
- 2020-21లో 1.2 బిలియన్ టన్నుల సరకు రవాణా, 1.25 బిలియన్ ప్యాసింజర్లు ప్రయాణించారు.
- 'న్యూ ఇండియా- న్యూ రైల్వే' కార్యక్రమం కింద ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో 150 రైల్వే సర్వీసులను ప్రారంభిస్తారు. 2023-24 నుంచి ఇవి అమల్లోకి వస్తాయి. దీని కోసం రూ.30, 300 కోట్లు ప్రైవేటు పెట్టుబడులు రైల్వే రంగంలోకి వస్తాయి.
- ప్రభుత్వం చేపట్టిన చర్యల వల్ల రైలు ప్రమాదాలు గణనీయంగా తగ్గాయి. వీటి సంఖ్య 2016-17లో 104, 2017-18లో 73, 2018-19లో 59, 2019-20లో 55, 2020 నవంబర్ నాటికి 10గా నమోదయ్యాయి.
- ప్యాసింజర్ల డిమాండ్ పరంగానే కాకుండా సరకు రవాణాలో ప్రస్తుతం 26-27 శాతంగా ఉన్న రైల్వే వాటాను జాతీయ రైల్ ప్లాన్‌లో నిర్దేశించినట్లుగా 40-45 శాతానికి పెంచుకోవాలంటే భారీగా నిధులు అవసరమవుతాయి. 2030 నాటికల్లా డిమాండ్‌కి మించి సామర్థ్యాలను పెంచుకునేందుకు వచ్చే పదేళ్లలో రైల్వే రంగంలో భారీ స్థాయిలో పెట్టుబడులు రాగలవని అంచనా.
- మూలధన వ్యయానికి మరింత ప్రాధాన్యమిస్తూ బడ్జెట్ వ్యయం 2020లో ఉన్న రూ.1.4 లక్షల కోట్ల నుంచి 2023లో రూ.2.4 లక్షల కోట్లకు పెరిగింది.
- సెమీ-హై-స్పీడ్ వందే భారత్ రైళ్లు: సెమీ- హై-స్పీడ్ సెల్ఫ్ ప్రొపెల్డ్ వందే భారత్ రైళ్లను దేశీయంగా ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ చెన్నైలో తయారు చేస్తున్నారు. ఈ రైళ్లలో అత్యంత వేగంగా, అతి తక్కువ ప్రయాణ సమయంలో గరిష్ఠంగా 160 కి.మీ/గంటకు వేగంతో, గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ GPS ఆధారిత ప్రయాణికుల సమాచార వ్యవస్థ మొదలైన ఆధునిక ఫీచర్లు ఉన్నాయి.

**హైపర్ లూప్ టెక్నాలజీ అభివృద్ధి:** హైపర్ లూప్ అనేది విమానాలు, రైల్వేల కంటే వేగంగా లీనియర్ ఇండక్షన్ మోటార్లు/విద్యుదయస్కాంతాల సహాయంతో, వాక్యూమ్ వాతావరణంలో నడుస్తాయి. ఈ సాంకేతికత ఇంకా అభివృద్ధి దశలోనే ఉంది. హైపర్‌లూప్ టెక్నాలజీని అభివృద్ధి చేయడం కోసం భారతీయ రైల్వే IIT మద్రాస్‌తో (రూ.8.34 కోట్లతో) కలిసి పని చేస్తుంది.



**కిసాన్ రైళ్లు:** ఈ రైళ్లు ఉత్పత్తి లేదా మిగులు ప్రాంతాల నుంచి వినియోగం లేదా అవసరం ఉన్న ప్రాంతాలకు త్వరగా పాడయ్యే పదార్థాలను తరలించడానికి 2021లో ప్రవేశపెట్టారు. 2022, అక్టోబరు 31 వరకు భారతీయ రైల్వేలు 2,359 కిసాన్ రైలు సేవలను పండ్లు, కూరగాయలతో సహా దాదాపు 7.91 లక్షల టన్నుల పాడయ్యే వస్తువులను రవాణా చేసింది.

### టెలికాం రంగం

- ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ అంచనా రూ.53,986.72 కోట్లను మించి రూ.71, 959.24 కోట్లకు చేరుకోవచ్చని ప్రభుత్వ అంచనా.
- ఇండియాలో మొత్తం టెలిఫోన్స్‌ల్లో వైర్‌లెస్ వాటా 98.3 శాతం, ల్యాండ్ లైన్ టెలిఫోన్ వాటా 1.7 శాతం వాటా కలిగి ఉన్నవి.
- 2020, నవంబర్ నాటికి ఇండియాలో టెలిడెన్సిటీ 86.6 శాతంగా ఉంది.
- 2020, జూన్ నాటికి 1 GB Data ఖర్చు రూ.10.55గా నమోదు చేయబడింది.
- 'భారత్ నెట్' ప్రాజెక్టు కింద 2021, జనవరి 15 నాటికి 4.87 లక్షల కిలో మీటర్ల పొడవైన ఆప్టికల్ ఫైబర్ కేబుల్‌ను 1.63 లక్షల గ్రామ పంచాయతీలకు ఏర్పాటు చేయగా 1.51 లక్షల గ్రామ పంచాయతీలు సేవలను ప్రారంభించాయి. టెలికాం రంగంలో 100 శాతం FDI అనుమతించారు. టెలికాం రంగంలో భారత్‌ది 10వ స్థానం.

### శక్తి రంగం

- ప్రపంచంలో ఎనర్జీ అత్యధిక వినియోగ దేశాల్లో USA, చైనా తరువాత భారతదేశం 3వ స్థానంలో ఉంది. ( ఇండియా వాటా 5.8 శాతం)
- 2020-21 సంవత్సరంలో ముడి చమురు, కండెన్సేట్ ఉత్పత్తి 30.49 మిలియన్ మెట్రిక్ టన్నులు (MMT)
- 2019-20లో 31.18 BCM ఉత్పత్తితో పోలిస్తే 2020-21 సంవత్సరంలో సహజ వాయువు ఉత్పత్తి 28.67 బిలియన్ క్యూబిక్ మీటర్లు BCM ఉంది. 2020-21 సంవత్సరంలో ప్రాసెస్ చేసిన క్రూడ్ ఆయిల్ 221.77 MMT గా ఉంది. ఇది 2020-21లో అందుకున్న 254.39 MMT ఫలితంతో పోలిస్తే లక్ష్యంగా పెట్టుకున్న 251.66 MMTలో 88.1 శాతం.
- 2021, సెప్టెంబర్‌లో ప్రారంభించిన 'లక్ష్య భారత్ పోర్టల్'లో అన్ని చమురు, గ్యాస్ సంస్థలు భవిష్యత్తు అవసరాలతో సహా వారు సేకరించిన వివిధ వివరాలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అందువల్ల పరిపాలనా పారదర్శకత పెరుగుతుంది.
- విద్యుత్ ఉత్పత్తి సంస్థల మొత్తం స్థాపిత సామర్థ్యంలో థర్మల్ విద్యుత్ అతిపెద్ద (59.1 శాతం) వాటాను కలిగి ఉంది. తర్వాత అతిపెద్ద వాటాను 27.5 శాతంతో పునరుత్పాదక ఇంధన వనరులు, 11.7 శాతంతో హైడ్రో విద్యుత్తులు నిలిచాయి. 2022-21 ఆర్థిక సంవత్సరాల మధ్య పునరుత్పాదక ఇంధన వనరుల్లో విద్యుత్ ఉత్పత్తిలో గరిష్ఠ పెరుగుదల నమోదైంది. 2030 నాటికి నాన్-ఫాసిల్ ఫ్యూయల్ ఆధారిత ఇంధన వనరుల నుంచి విద్యుత్ శక్తిని ఉత్పత్తి చేయడానికి 50 శాతం సంచిత స్థాపిత సామర్థ్యాన్ని సాధించాలని భారతదేశం లక్ష్యంగా పెట్టుకుంది.
- పీఎం- కుసుమ్, సోలార్ పార్క్ స్కీమ్, ఇతర పథకాల ద్వారా భారతదేశ ఇంధన రంగంలో సంప్రదాయక వనరుల నుంచి శిలాజ రహిత ఇంధన వనరులకు క్రమంగా మార్పు చెందుతూ కాలుష్య నివారణ విషయంలో దేశం తన కట్టుబాట్లను నెరవేర్చే మార్గంలో ముందుకు సాగుతోందని ఆర్థిక సర్వే పేర్కొంది.
- భారతదేశం తీవ్రమైన విద్యుత్ లోటు దేశం నుంచి డిమాండ్ పూర్తిగా తీర్చబడే పరిస్థితికి గణనీయమైన పరివర్తనను చూసింది. మొత్తం స్థాపిత విద్యుత్ సామర్థ్యం, క్యాప్టివ్ పవర్ ప్లాంట్ (1MW, అంతకంటే ఎక్కువ డిమాండ్ ఉన్న పరిశ్రమలు) 31-3-2022న 482.2 GWగా ఉండగా, 31-.3-2021 నాటి 460.7 గి.వా.తో పోలిస్తే 4.7 శాతం వృద్ధిని నమోదు చేసింది.
- భారత ప్రభుత్వం వ్యవసాయ రంగంలో కార్బన్ ప్రభావాన్ని తగ్గించడానికి, ప్రధాన మంత్రి కిసాన్ ఊర్జా సురక్ష ఏవం ఉత్థాన్ మహాభియాన్ (PM-KUSUM) ద్వారా ఇంధన, నీటి భద్రతను అందించడం, వ్యవసాయ రంగాన్ని డీజిల్ రహితంగా చేయడం, సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం ద్వారా రైతులకు అదనపు ఆదాయాన్ని సమకూర్చడం లక్ష్యంగా పెట్టుకుంది.
- 2020, సెప్టెంబర్ 30 నాటికి ప్రభుత్వం మొత్తం 40 గిగా వాట్ల సామర్థ్యానికి అనుమతి ఇచ్చింది. 16 రాష్ట్రాల్లోని 59 సోలార్ పార్కుల ద్వారా మొత్తం సామర్థ్యాన్ని సాధిస్తారు. దేశంలో విద్యుత్తును ఎక్కువగా వినియోగించే భారతీయ రైల్వేలు 2030 నాటికి నికర సున్నా కర్బన ఉద్గారాలను సాధించాలనే ఉద్దేశాన్ని ప్రకటించింది.
- భారతీయ రైల్వే తన ఇంధన డిమాండ్ కోసం పునరుత్పాదక వనరులను ఎక్కువగా ఉపయోగించుకునే దిశగా పునరాలోచన చేసింది. 2020, నవంబర్ నాటికి దాదాపు 143 మెగా వాట్ల సౌరశక్తిని (పైకప్పుల పైన, భూమి పైన) దాదాపు 103 మెగావాట్ల పవన శక్తిని ఉత్పత్తి చేసే ప్లాంట్లు ప్రారంభించారు. ఇందులో బొగ్గు, క్రూడ్ ఆయిల్ ముఖ్యమైనవి. 2019-20లో 34.20 మిలియన్ టన్నుల బొగ్గు, 32.87 బిలియన్ క్యూబిక్ మీటర్లు (BCM) నేచురల్ గ్యాస్ ఇండియాలో ఉత్పత్తి చేయబడింది.
- నేడు పునరుత్పాదక శక్తిని ఉత్పత్తి చేసే ప్రపంచంలో భారత్ మూడో అతిపెద్ద ఉత్పత్తిదారుగా ఉంది. దాని వ్యవస్థాపించిన విద్యుత్ సామర్థ్యంలో 40 శాతం శిలాజ రహిత ఇంధన వనరులు 174.53 GW సంయుక్త స్థాపిత సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి.
- భారతదేశంలో పునరుత్పాదక వనరుల వ్యవస్థాపించిన సామర్థ్యం కింది విధంగా ఉంది.

సౌరశక్తి : 63.3 GW
పెద్ద జల శక్తి 46.85 GW
పవన శక్తి : 41.9 GW
బయోమాస్/ కో-జనరేషన్ : 10.2 GW
అణుశక్తి : 6.78 GW
చిన్న జలశక్తి : 4.93 GW
వ్యర్థాల నుంచి శక్తి : 0.52 GW

**జీనియస్ పబ్లికేషన్స్, హైదరాబాద్**

### పట్టణ అవస్థాపన, గృహ నిర్మాణం

- 2011 జనాభా లెక్కల ప్రకారం 37.7 కోట్ల మంది పట్టణాల్లో నివసిస్తుండగా వీరి సంఖ్య 2030 నాటికి 60 కోట్లకు పెరుగుతుందని అంచనా.
- పట్టణ గృహ నిర్మాణం లక్ష్యంగా మంత్రి ఆవాస్ యోజన-అర్బన్ (PMAY-Urban) పథకం కింద 2022 నాటికి అందరికి పక్కా గృహ నిర్మాణం లక్ష్యంగా పెట్టుబడి 2020 నాటికి 109 లక్ష్యల గృహాల నిర్మాణానికి అనుమతులు మంజూరు కాగా 70 లక్షల ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయి. 40 లక్షల గృహాల నిర్మాణం పూర్తి అయింది.
- ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్ 3.0లో భాగంగా PMAY-Urban పథకం కింద Affordable Rental Housing Complexes నిర్మాణం ప్రారంభించబడింది.
- దేశంలోని ద్వితీయ (టైర్-2), తృతీయ శ్రేణి (టైర్-3) నగరాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ఏడాదికి రూ.10,000 కోట్ల కేటాయింపులతో 'పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి నిధి'ని ఏర్పాటు చేస్తున్నారు. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా నిధులను వినియోగించుకోవచ్చన్నారు. ఈ 'టైర్' విధానం మొదట రియల్ ఎస్టేట్ రంగంలో 2007లో మొదలైంది. పది లక్షలు మించిన జనాభా ఉన్న నగరాలను టైర్-1 (మెట్రోపాలిటన్ నగరాలుగా)గా, 5 లక్షల నుంచి 10 లక్షల మధ్య జనాభా ఉన్న సిటీలను టైర్-2 సిటీలుగా, అంతకంటే తక్కువ జనాభా ఉన్న వాటిని టైర్-3గా పేర్కొన్నారు.
- రిజర్వ్ బ్యాంక్ సైతం 5 వేల నుంచి లక్షకు పైగా జనాభా ఉన్న పట్టణాలు, నగరాలను ఆరు విభాగాలుగా (టైర్) ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో టైర్-1 విభాగంలో 8 నగరాలు ఉన్నాయి. టైర్-2 విభాగంలో 104 నగరాలు చేరాయి. మిగిలినవి టైర్-3 కేటగిరీలో ఉన్నాయి.

### ప్రభుత్వ -ప్రైవేట్ భాగస్వాములు(PPP)

- పీపీపీలు ప్రభుత్వాలకు కీలకమైన పెట్టుబడి సాధనాలు. మౌలిక సదుపాయాల కీలకమైన రంగాల్లో ప్రైవేట్ రంగంలో సామర్థ్యాన్ని ఛానెల్ చేయడంలో పీపీపీ ఎంతగానో దోహదం చేస్తుందని ఆర్థిక సర్వే పేర్కొంది. 2015 ఆర్థిక సంవత్సరం నుంచి 2023 ఆర్థిక సంవత్సరం వరకు రూ.2,27,268.1 కోట్ల మొత్తం ప్రాజెక్ట్ వ్యయంతో కూడిన 79 ప్రాజెక్టులను పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ అప్రైజల్ కమిటీ అనుమతులను మంజూరు చేసింది.
- అవస్థాపనలో పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ పెట్టుబడికి ముఖ్యమైన మూలం. అవస్థాపనలో ప్రైవేట్ భాగస్వామ్యంపై ప్రపంచ బ్యాంక్ డేటాబేస్ ప్రకారం PPP ప్రాజెక్టుల సంఖ్యతో పాటు అనుబంధ పెట్టుబడుల ద్వారా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో భారత్ రెండో స్థానంలో ఉంది.
- PPP ప్రాజెక్టుల మదింపు బాధ్యత వహించే ప్రభుత్వ ప్రైవేట్ పార్టనర్‌షిప్ అప్రైజల్ కమిటీ 2014-15 నుంచి 2020-21 వరకు మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ. 1,37,218 కోట్లతో 66 ప్రాజెక్టులను క్లియర్ చేసింది.
- ఆర్థికంగా లాభదాయకం కాని సామాజికంగా/ ఆర్థికంగా కావాల్సిన PPP పథకాన్ని ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందించడం కోసం 2006లో ప్రభుత్వం 'వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ పథకాన్ని ప్రారంభించింది. ప్రాజెక్ట్ వ్యయం '20 శాతం' వరకు గ్రాంట్‌గా ఈ పథకం కింద నిధులు సమకూరుస్తున్నారు.
- 2014-15 నుంచి 2022-23 వరకు, VGF పథకం కింద రూ. 57,870.1 కోట్ల TPCతో 56 ప్రాజెక్టులకు సూత్రప్రాయ ఆమోదం తెలిపింది. రూ. 25,263.8 కోట్ల TPC (Total project Cost)తో 27 ప్రాజెక్టులకు రూ.5,813.6 కోట్ల మొత్తంతో (భారత ప్రభుత్వం & రాష్ట్రం వాటా షేర్ రెండూ) వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ తుది ఆమోదం పొందాయి.

### విద్య, ఉద్యోగ సమాచారం

#### యునైటెడ్ ఇండియాలో..

**యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 200
- పోస్టులు: అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
- విభాగాలు: రిస్క్ మేనేజ్‌మెంట్, లీగల్, డేటా అనలిటిక్స్ స్పెషలిస్ట్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: నవంబర్ 5
- వెబ్‌సైట్: https://uiic.co.in

#### ఎన్ఐటీటీటీఆర్‌లో...

**నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రెయినింగ్ అండ్ రీసెర్చ్ (ఎన్ఐటీటీటీఆర్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 14
- పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
- దరఖాస్తు, చివరితేదీ తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- వెబ్‌సైట్: http://www.nitttrc.ac.in

#### బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో...

**దేశవ్యాప్తంగా ఉన్న బ్యాంక్ శాఖల్లో అప్రెంటిస్ ఖాళీల భర్తీకి బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర నోటిఫికేషన్ విడుదల చేసింది.**

- మొత్తం ఖాళీలు: 600. తెలంగాణలో-16, ఏపీలో -11 ఖాళీలు ఉన్నాయి.
- పోస్టులు: అప్రెంటిస్
- శిక్షణ కాలవ్యవధి: ఏడాది
- అర్హతలు: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: అక్టోబర్ 24
- వెబ్‌సైట్: https://bankofmaharashtra.in

#### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్


పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ : ఉద్యమ చరిత్ర, జాగ్రఫీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# గురుముఖి లిపిని వ్యాప్తి చేసిన సిక్కు గురువు ఎవరు?

**గ్రూప్స్ ప్రత్యేకం**
**ఆధునిక భారతదేశ చరిత్ర**

### అక్టోబర్ 10 తరువాయి



**150. టిప్పు సుల్తాన్ తండ్రి?**
ఎ) సలబాత్ జంగ్
బి) కృష్ణరాజు వడయార్
సి) హైదర్ అలీ
డి) ఎవరూ కాదు

**151. కింది అంశాలను సరిగా జతచేయండి.**
1. ముజాఫర్ జంగ్ హత్య — ఎ. శ్రీరంగపట్నం
2. టిప్పు సుల్తాన్ మరణం — బి. లక్కిరెడ్డి పల్లె
3. చీకటి గతి ఉదంతం — సి. శృంగేరీ
4. శారదా దేవి ఆలయం — డి. కలకత్తా
ఎ) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
బి) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
సి) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
డి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి

**152. ఏ సంధి ప్రకారం బెంగాల్‌లో ద్వంద్వ పాలన అమలులోకి వచ్చింది?**
ఎ) అలహాబాద్ సంధి
బి) మద్రాస్ సంధి
సి) శ్రీరంగపట్నం సంధి
డి) మంగళూరు సంధి

**153. ఏ సంధి నియమం ప్రకారం టిప్పు సుల్తాన్ మూడు కోట్ల రూపాయల మేర యుద్ధ జరిమానాగా చెల్లించాడు?**
ఎ) అలహాబాద్ సంధి
బి) మద్రాస్ సంధి
సి) శ్రీరంగపట్నం సంధి
డి) మంగళూరు సంధి

**154. టిప్పు సుల్తాన్ మరణానంతరం అతని పుస్తక భాండాగారాన్ని ఏ దేశానికి తరలించారు?**
ఎ) ఫ్రాన్స్ బి) ఇంగ్లండ్
సి) డెన్మార్క్ డి) హాలండ్

**155. లార్డ్ వెల్లస్లీ ఏ యుద్ధంలో శ్రీరంగపట్టణంపై దాడికి స్వయంగా నాయకత్వం వహించాడు?**
ఎ) మొదటి ఆంగ్లో మైసూర్ యుద్ధం
బి) రెండో ఆంగ్లో మైసూర్ యుద్ధం
సి) మూడో ఆంగ్లో మైసూర్ యుద్ధం
డి) నాల్గవ ఆంగ్లో మైసూర్ యుద్ధం

**156. ఆంగ్లో మరాఠా యుద్ధాలు జరిగిన కాలం?**
ఎ) 1775-1819
బి) 1767-1799
సి) 1819-1850
డి) 1702-1775

**157. కింది రెండు వాక్యాల్లో సరైనది గుర్తించండి.**
**ప్రతిపాదన (ఎ) :** మరాఠాల ఆధీనంలో ఉన్న మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్ ప్రాంతాలను ఆక్రమించడానికి బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ వ్యూహ రచన చేసింది
**కారణం (ఆర్) :** భారతదేశంలో బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ రాజకీయాధిపత్యాన్ని గట్టిగా సవాల్ చేసిన వారిలో మరాఠాలు ముఖ్యులు
ఎ) (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
బి) (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
సి) (ఎ) సరైనది, (ఆర్) సరైన వివరణ కాదు
డి) (ఎ) సరైనది కాదు, (ఆర్) సరైన వివరణ

**158. లార్డ్ వెల్లస్లీ ప్రవేశపెట్టిన సైన్య సహకార పద్ధతిని టిప్పు సుల్తాన్ అంగీకరించకపోవడంతో జరిగిన యుద్ధం ఏది?**
ఎ) మొదటి ఆంగ్లో మైసూర్ యుద్ధం
బి) రెండో ఆంగ్లో మైసూర్ యుద్ధం
సి) మూడో ఆంగ్లో మైసూర్ యుద్ధం
డి) నాల్గవ ఆంగ్లో మైసూర్ యుద్ధం

**159. టిప్పు సుల్తాన్‌కు సంబంధించి పూర్ణయ్య, కమ్రుద్దీన్‌లు ఎవరు?**
ఎ) టిప్పు సుల్తాన్ బాల్య మిత్రులు
బి) టిప్పు సుల్తాన్ సామంత రాజులు
సి) ఆంగ్లేయులకు సహకరించిన టిప్పు సుల్తాన్ సేనానులు
డి) టిప్పు సుల్తాన్ గూఢచారులు

**160. ఏ సంవత్సరంలో వడయార్ వంశస్థుల పాలనను రద్దు చేసి మైసూర్‌ను బ్రిటిష్ సామ్రాజ్యంలో కలిపాడు?**
ఎ) 1799 బి) 1831
సి) 1882 డి) 1899

**161. కింది రెండు వాక్యాల్లో సరైన జవాబును గుర్తించండి.**
**ప్రతిపాదన (ఎ) :** మూడో ఆంగ్లో-మరాఠా యుద్ధానంతరం 1818లో జరిగిన మాండసోర్ ఒప్పందంతో మరాఠా సామ్రాజ్యం మొత్తం బ్రిటిష్ వారి ఆధీనంలోకి వచ్చింది
**కారణం (ఆర్) :** సమర్థులైన బ్రిటిష్ గవర్నర్ జనరల్స్ కార్యదీక్ష, కుటిల రాజనీతి, పట్టుదల మరోవైపు మరాఠాల్లో నెలకొన్న అనైక్యత, అంతర్గత కలహాలు వారి పతనానికి కారణమయ్యాయి
ఎ) (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
బి) (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
సి) (ఎ) సరైనది, (ఆర్) సరైన వివరణ కాదు
డి) (ఎ) సరైనది కాదు, (ఆర్) సరైన వివరణ

**162. మరాఠా యుద్ధాలు జరుగుతున్న సమయంలోనే ఏ దేశంలో స్వాతంత్ర్య పోరాటం సాగింది?**
ఎ) రష్యా బి) చైనా
సి) అమెరికా డి) ఆఫ్రికా

**163. యుద్ధ సమయాలు యుద్ధాలకు సంబంధించి సరైన జతలను గుర్తించండి.**
1. 1767-69 : మొదటి ఆంగ్లో - మరాఠా యుద్ధం
2. 1790 - 92 : మూడో ఆంగ్లో - మైసూర్ యుద్ధం
3. 1824 - 26 : మొదటి ఆంగ్లో - బర్మా యుద్ధం
4. 1845 - 46 : రెండో ఆంగ్లో - సిక్కు యుద్ధం
ఎ) 2, 4 బి) 3, 4
సి) 1, 2 డి) 2, 3

**164. నాల్గవ ఆంగ్లో - మైసూర్ యుద్ధ సమయంలో భారతదేశ గవర్నర్ జనరల్ ఎవరు?**
ఎ) లార్డ్ వెల్లస్లీ
బి) వారెన్ హేస్టింగ్స్
సి) లార్డ్ మింటో డి) లార్డ్ రిప్పన్

**165. ఆంగ్లో-మరాఠాల యుద్ధాలకు సంబంధించి కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.**
1. మూడో ఆంగ్లో - మరాఠా యుద్ధ ఫలితంగా 1818లో గవర్నర్ హేస్టింగ్స్ పీష్వా పదవిని రద్దు చేశారు
2. మాండసోర్ ఒప్పందం తర్వాత మరాఠా రాజ్యం పూర్తిగా బ్రిటిష్ ఆధీనంలోకి వచ్చింది
3. మాండసోర్ ఒప్పందం ప్రకారం పీష్వా అధీన ప్రాంతాలన్నిటినీ మద్రాస్ కలకత్తా రెసిడెన్సీలో కలిపేశారు
ఎ) 1 బి) 1, 2
సి) 2 డి) 3

**166. మరాఠా యుద్ధాలకు సంబంధించి సంధులు వాటి కాలాలను సరిగా జతచేయండి.**
1. పురంధర్ సంధి — ఎ. 1776
2. డియోగాం సంధి — బి. 1803
3. పుణె ఒప్పందం — సి. 1817
4. మాండసోర్ సంధి — డి. 1818
ఎ) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
బి) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
సి) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
డి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి

**167. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.**
**ప్రతిపాదన (ఎ) -** సైన్య సహకార ఒప్పందం ఉన్నప్పటికీ సింధ్‌ను ఆక్రమించడానికి గవర్నర్ జనరల్ లార్డ్ ఎలెన్‌బరో 1843లో బ్రిటిష్ అధికారి చార్లెస్ నేపియర్‌ను పంపాడు. నేపియర్ సింధ్ పాలకుడు షేర్ మహ్మద్‌ను సునాయాసంగా ఓడించి సింధ్‌ను స్వాధీనం చేసుకున్నాడు
**కారణం (ఆర్) -** 1843లో రష్యా భారతదేశంపై సింధ్ మీదుగా దాడి చేసే అవకాశం ఉందని భావించి సింధ్‌ను ఆక్రమించడానికి బ్రిటిష్ వారు నిర్ణయించారు
ఎ) (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
బి) (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
సి) (ఎ) సరైనది, (ఆర్) సరైన వివరణ కాదు
డి) (ఎ) సరైనది కాదు, (ఆర్) సరైన వివరణ

**168. సింధ్ రాజులను ఏమని పిలుస్తారు?**
ఎ) సుల్తాన్‌లు బి) అమీర్‌లు
సి) నవాబులు డి) దివాన్‌లు

**169. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. మొఘల్ చక్రవర్తి ఫరూక్ సియర్ కాలంలో సిక్కు నాయకుడు బందా బహదూర్‌ను బంధించి వధించడం జరిగింది
2. బందా బహదూర్ మరణానంతరం సిక్కు 12 తెగలు లేదా శాఖలుగా విడిపోయారు
ఎ) 1 బి) 2
సి) 1, 2 డి) రెండూ తప్పే

**170. ఖల్సాను ఎవరు స్థాపించారు?**
ఎ) గురు గోవింద్ సింగ్
బి) గురు రామ్‌దాస్
సి) గురు నానక్
డి) గురు అర్జున్ దేవ్

**171. గురుముఖి లిపిని వ్యాప్తి చేసిన సిక్కు గురువు ఎవరు?**
ఎ) గురు అమర్ దాస్
బి) గురు రామ్ దాస్
సి) గురు అర్జున్ సింగ్
డి) గురు అంగద్

**172. సిక్కు రాజ్య నిర్మాత అని ఎవరిని అభివర్ణిస్తారు?**
ఎ) బిందా బహదూర్
బి) గురు నానక్
సి) మహరాజా రంజిత్ సింగ్
డి) దిలీప్ సింగ్

**173. స్వర్ణ దేవాలయానికి బంగా గుమ్మటం వేయించింది?**
ఎ) దిలీప్ సింగ్
బి) రంజిత్ సింగ్
సి) గురు గోవింద్ సింగ్
డి) రాణి జిందాస్

**174. ఎవరి పాలనాకాలంలో గురు నానక్ సిక్కు మతాన్ని స్థాపించాడు?**
ఎ) సికిందర్ లోడి
బి) అక్బర్
సి) హుమాయూన్
డి) ఫిరోజ్ షా తుగ్లక్

**175. కింది అంశాలను సరిగా జతచేయండి.**
1. ఆది గ్రంథ్ — ఎ. రంజిత్ సింగ్
2. పంజాబ్ కేసరి — బి. గురు అర్జున్ సింగ్
3. ఖల్సా — సి. గురు నానక్
4. సిక్కు మత స్థాపకుడు — డి. గురు గోవింద్ సింగ్
ఎ) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
బి) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
సి) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
డి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి

**176. ఏ సిక్కులకు బ్రిటిష్ వారికి జరిగిన ఏ ఒప్పంద ఫలితంగా కోహినూర్ వజ్రం బ్రిటిష్ వారికి ఇవ్వడం జరిగింది?**
ఎ) లాహోర్ ఒప్పందం
బి) బైరవోల్ ఒప్పందం
సి) మాండసోర్ ఒప్పందం
డి) పుణె ఒప్పందం

**177. కింది వాక్యాల్లో సరైన జవాబును గుర్తించండి.**
**ప్రతిపాదన (ఎ) :** భారతదేశంలో యుద్ధాల ద్వారా ఆంగ్లేయులు జయించిన చివరి రాజ్యం పంజాబ్
**కారణం (ఆర్) :** పంజాబ్ ఆక్రమణ తర్వాత ఆంగ్లేయులతో పోరాడే సామర్థ్యమున్న రాజ్యాలు భారతదేశంలో అంతరించిపోయాయి. భారత రాజ్యాలన్నీ ఆంగ్లేయులతో సైన్య సహకార ఒప్పందాన్ని చేసుకుని లొంగిపోయాయి
ఎ) (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
బి) (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
సి) (ఎ) సరైనది, (ఆర్) సరైన వివరణ కాదు
డి) (ఎ) సరైనది కాదు, (ఆర్) సరైన వివరణ

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 150.సి | 151.డి | 152.ఎ | 153.సి |
| 154.బి | 155.డి | 156.ఎ | 157.ఎ |
| 158.డి | 159.సి | 160.బి | 161.ఎ |
| 162.సి | 163.డి | 164.ఎ | 165.బి |
| 166.సి | 167.ఎ | 168.బి | 169.సి |
| 170.ఎ | 171.డి | 172.సి | 173.బి |
| 174.ఎ | 175.డి | 176.ఎ | 177.ఎ |

**సత్యప్రకాశ్**
**ఏకేఆర్ స్టడీ సర్కిల్**
**వికారాబాద్**